మహిళలు ఆర్థిక పురోభివృద్ధి సాధించాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఆగస్టు 13 : మహిళలు పొదుపుతో విజయం సాధించి ఆర్థిక సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళలు వ్యాపార రీత్యా స్వయం ఉపాధిని పొందేందుకు ప్రభుత్వం పలు రకాల రుణాలు అందిస్తున్నదన్నారు. ఈ లోన్‌లతో మహిళలు వ్యాపారం చేసి విజయం సాధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, టీఎంసీ శ్వేత, సీఓలు, ఆర్పీలు, పొదుపు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలి

- టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

విద్యార్థినులకు బెడ్‌షీట్స్ అందజేస్తున్న రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి

సూర్యాపేట రూరల్, ఆగస్టు 13 :విద్యార్థులకు చదువే లక్ష్యం కావాలని, చదువే జీవితంలో ఎదురయ్యే ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతుందని రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రానికి చెందిన భూక్య లక్ష్మి జ్ఞాపకార్థం మంగళవారం మండల పరిధి ఇమాంపేట సమీపంలోని కేజీబీవీ, మోడల్ స్కూల్ విద్యార్థినులకు బెడ్‌షీట్స్‌ను పంపిణీ చేసి మాట్లాడారు. తాను పాఠశాలను దత్తత తీసుకొని ఇప్పటికే రూ. 10 లక్షల విలువ చేసే పరుపులను పంపిణీ చేశానని, రూ.3 లక్షలతో తలుపులు, కిటికీలను రిపేరు చేయించానని ఆయన తెలిపారు. డీసీడీఓ పూలమ్మ, ప్రముఖ వైద్యులు రామ్మూర్తియాదవ్, దాత భూక్య దామోదర్, ప్రిన్సిపాల్స్ శంకర్ నాయక్, హుస్నేనబేగం, నాయకులు వల్దాస్ దేవేందర్, ప్రభాకర్, ఉపేందర్ పాల్గొన్నారు.

బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరుగాలి

- 'మా వాటా మాకే' పుస్తకావిష్కరణలో నాయకులు

కోదాడ కోర్టు ఆవరణలో 'మా వాటా మాకే' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న న్యాయవాదులు

బొడ్రాయిబజార్/కోదాడ రూరల్, ఆగస్టు 13 : రాష్ట్రంలో మెజార్టీ ప్రజలు బీసీలు, బీసీలోని కులాలు విద్యా, ఉద్యోగ, సామాజిక, రాజకీయపరంగా అన్ని రంగాల్లో వెనుకంజలో ఉన్నారని, తమ వాటా తమకు దక్కాలని కోరుతూ అన్ని కులాల్లో చైతన్యం తీసుకురానున్నట్లు సామాజిక ఉద్యమ నాయకులు తౌడోజు సలేంద్రాచారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు, రాష్ట్ర నాయకులు ఖమ్మంపాటి భిక్షపతి గౌడ్ అన్నారు. తెలంగాణ తొలి బీసీ కమిషన్ సభ్యుడు జూలూరి గౌరీశంకర్ రచించిన 'మా వాటా మాకే' పుస్తకాన్ని సూర్యాపేటలోని మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహం వద్ద మంగళవారం ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వస్తే కులగణన చేస్తామని హామీ ఇచ్చి 8నెలలు అవుతున్నా చేయడం లేదన్నారు. బీసీలపై ప్రేమ ఉంటే కుల గణన చేసి స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేసి ఎన్నికలు నిర్వహించాలన్నారు. అలాగే కోదాడ పట్టణంలో కూడా పలువురు బీసీ నాయకులు, న్యాయవాదులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాజ చైతన్యవేదిక కన్వీనర్ రాయపూడి వెంకటేశ్వర్‌రావు, హెచ్ఎం మార్కండేయ, పాలేటి నాగేశ్వర్‌రావు, గట్ల నర్సింహారావు, ఉయ్యాల నర్సయ్య, బడుగుల సైదులు, జిల్లా నాయకులు పున్నం విష్ణు, అమరవాది శ్రవణ్, బహురోజు ఉపేందర్, మేడారపు బ్రహ్మచారి, జక్కలి రాజు, నర్సింగోజు వీరాచారి, వెంకటాచారి, వీరాచారి పాల్గొన్నారు.

ఆర్ఎంపీ, పీఎంపీలకు భరోసా కల్పించాలి

- గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకన్న

మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు వెంకన్న

సూర్యాపేట టౌన్, ఆగస్టు 13 : ఏ రకమైన గుర్తింపు లేకుండా బతుకుతున్న గ్రామీణ వైద్యుల బతుకుకు భరోసా కల్పించాలని తెలంగాణ ఆర్ఎంపీ, పీఎంపీ గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పి.వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన ఆ సంఘం జిల్లా 12వ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామీణ వైద్యులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో రూ .10లక్షల క్యాష్‌లెస్ వైద్య సౌకర్యం కల్పించాలని, 20 ఏండ్ల అనుభవం ఉన్న ఆర్ఎంపీలకు సర్టిఫికెట్స్ ఇచ్చి భరోసా కల్పించాలని కోరారు. గ్రామీణ వైద్యులపై ఎన్ఎంసీ, ఆరోగ్యశాఖ, పోలీసుశాఖ దాడులను నిరోధించాలన్నారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ పసునూరి సత్యనారాయణ, కోశాధికారి ఎండీ గఫార్, ఖమ్మం, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బి.వెంకటేశ్వర్లు, పుప్పాల లక్ష్మీనర్సయ్య, సహ అధ్యక్షుడు రహమతుల్లా, ప్రధాన కార్యదర్శి పాలిశెట్టి రాజేందర్, కోశాధికారి జెరిపోతుల లక్ష్మణ్‌గౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ డాంగేగౌడ్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గూకంటి రాజబాబు, పుప్పాల వెంకన్న, ఎస్.నాగరాజు పాల్గొన్నారు.

సర్వేజనా ఫౌండేషన్ సేవలు అభినందనీయం

- సలీంషరీఫ్ డివిజన్ విద్యాధికారి

బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీలో సలీంఫలీఫ్, కవితాఅమరేందర్‌రెడ్డి

కోదాడ రూరల్, ఆగస్టు 13 : ప్రభుత్వ బడుల బలోపేతానికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి సర్వేజనా ఫౌండేషన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని డివిజన్ విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. కోదాడ బాలుర ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మంగళవారం ప్రాజెక్టు నోట్‌బుక్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు కవితాఅమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.4లక్షల విలువైన పుస్తకాలను పంపిణీ చేస్తున్నామని, ఆరు సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఫ్రీ ట్యూషన్లు, క్రీడా క్యాంపులు, పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అమరేందర్‌రెడ్డి, ఎంఎల్ఎన్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన జాగరణను జయప్రదం చేయాలి

బొడ్రాయిబజార్, ఆగస్టు 13 : ఆగస్టు 14న సాయంత్రం 6గంటల నుంచి అర్ధరాత్రి వరకు జరిగే జన జాగరణను కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు పాల్గొని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దండ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేటలోని ఎంవీఎన్ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. సీఐటీయూ నాయకులు కోడి ఎల్లయ్య పాల్గొన్నారు.

కందిబండ చెరువులకు ఫీడర్ చానళ్లను నిర్మించాలి

మేళ్లచెర్వు, ఆగస్టు 13 : మండల పరిధిలోని కందిబండ చెరువులకు ఫీడర్ చానళ్ల నిర్మాణాలను చేపట్టాలని గ్రామానికి చెందిన పలువురు రైతులు ప్రభుత్వాన్ని కోరారు. చెరువులను నింపడానికి సాగర్ నీటిని విడుదల చేసినా ఫీడర్ చానళ్లు లేక ఫలితం లేకుండా పోయిందన్నారు. రామాపురం మైనర్ కాల్వ నుంచి ఊర చెరువుకు, ముక్త్యాల మైనర్ కాల్వ నుంచి రెడ్ల చెరువుకు ఫీడర్ చానళ్లు నిర్మించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి : ఎస్‌టీయూ

నేరేడుచర్ల(గరిడేపల్లి) ఆగస్టు 13 : పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఎస్‌టీయూ నిరంతరం కృషి చేస్తుందని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బంధం వెంకటేశ్వరుల అన్నారు. గరిడేపల్లి మండలంలో కొండయ్యగూడెం, వెలిదండ, గానుగబండ ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం ఎస్‌టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- డీఎంహెచ్‌ఓ కోటాచలం

బాలెంల గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థినులద్దేశించి మాట్లాడుతున్న జిల్లా వైద్యాధికారి కోటాచలం

సూర్యాపేట రూరల్, ఆగస్టు 13 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల హాస్టల్ విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం అన్నారు. మండల పరిధి బాలెంల గ్రామ సమీపంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో మంగళవారం సీజనల్ వ్యాధులపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వర్షాలు పడటంతో కళాశాల పరిసరాలల్లో నీరు నిల్వ ఉండి వల్ల దోమలు వృద్ధి చెందుతాయని, దోమల వల్ల మలేరియా, మెదడువాపు, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. కలుషిత ఆహారం తినడం వల్ల టైఫాయిడ్, విరేచనాలు, కలరా సంభవించే ఆస్కారం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మణిరత్నం, కళాశాల ప్రిన్సిపాల్ నీలా, సిబ్బంది సైదమ్మ, హేమలత, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థులు వ్యక్తిగత శుభ్రత పాటించాలి : సీహెచ్‌ఓ

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌ఓ చరణ్‌నాయక్

నూతనకల్ ; ఆగస్టు 13 : సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీహెచ్‌ఓ చరణ్‌నాయక్ అన్నారు. మండల పరిధిలోని లింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాల్లో విద్యార్థులకు మంగళవారం వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయుడు యోగానందం, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లకార్డులతో ర్యాలీ

బొడ్రాయిబజార్ : ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని కోరుతూ స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జి.ఆర్.వివేకవాణి పాఠశాల విద్యార్థులు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ప్లకార్డులతో పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ ఎన్విరాన్‌మెంట్ ఇంజినీర్ శివప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సురేశ్, పాఠశాల కరస్పాండెంట్ సంతోష్‌శర్మ, ప్రిన్సిపాల్ స్వప్న, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అర్వపల్లి : మండల పరిధిలోని కాసర్లపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపై సీహెచ్‌ఓ బిచ్చునాయక్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఉపాధ్యాయులు నర్సింహాచారి, సూపర్‌వైజర్ లలిత, గౌతమి, నాగారాణి, శ్వేత పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు

బొడ్రాయిబజార్, ఆగస్టు 13 : సూర్యాపేట జిల్లా ఏసీఎల్ కార్యాలయంలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నిధులను అనర్హులకు ఇచ్చి వాస్తవమైన వారికి అన్యాయం చేస్తున్నారని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. పేర్లు మార్చిడి, ఆధార్‌కార్డులో నంబర్ మార్పుల కోసం హైదరాబాద్‌లోని అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఆఫీసుకు వెళ్లాల్సి వస్తుందని, సూర్యాపేట జిల్లాలో ఉన్న రెండు కార్మికశాఖ అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లకు ఎడిట్ ఆప్షన్ ఇవ్వాలని అన్నారు. 2019 నుంచి పెండింగ్‌లో ఉన్న క్లయిమ్‌లు తక్షణమే పరిష్కరించాలన్నారు. సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి యల్క సోమన్న, అధ్యక్షులు మల్లయ్య, భాస్కరరెడ్డి, దస్తగిరి, లింగమ్మ, సుజాత, మంజుల, నరహరి, యాదయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి సుధాకర్ పీవీసీ చేయూత

ఫణిగిరిలో బెంచీలను అందజేస్తున్న సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీ చైర్మన్ మీలా మహదేవ్

అర్వపల్లి/తిరుమలగిరి,(నాగారం), ఆగస్టు 13 : సూర్యాపేటకు చెందిన సుధాకర్ పీవీసీ ఇండస్ట్రీ సహకారంతో చైర్మన్ మీలా మహదేవ్ చేతుల మీదుగా అర్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.40వేలు, నాగారం మండలం ఫణిగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రూ.48వేల విలువ గల గ్రీన్ బోర్డులు, బెంచీలు, బీరువాలు, ఐరన్ రాక్స్‌ను మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బాలూనాయక్, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వర్ రెడ్డి పాఠశాలకు సహకరించిన మీలా మహదేవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పీడీ మల్లేశ్, గుండా రమేశ్, సుధాకర్ పీవీసీ సీనియర్ అకౌంట్స్ మేనజర్ ఆమంచి అచ్యుత శర్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల, ఆగస్టు 13 : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధి రాజీవ్‌నగర్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మంగళవారం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి, అధ్యక్షుడు జిలకర రామస్వామి, ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి సభ్యులు చిత్రం విశ్వనాథ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి శ్రీను, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయుడికి సన్మానం

దీప్లానాయక్‌ను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నేరేడుచర్ల, ఆగస్టు 13 : నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం ప్రాథమిక పాఠశాలలో గత 12 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై మండలంలోని చిల్లేపల్లి పాఠశాలకు వెళ్తున్న రమావత్ దీప్లానాయక్‌ను మంగళవారం పలువురు ఉపాధ్యాయులు సత్కరించారు.

విరాళాల సేకరణ

కోదాడ రూరల్, ఆగస్టు 13 : కేరళ రాష్ట్రం వయనాడ్ వరద బాధితులను ఆదుకోవాలని సీపీఎం అధ్వర్యంలో మంగళవారం పట్టణంలో విరాళాలు సేకరణ ప్రారంభించారు. సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వరావు, ములకలపల్లి రాములు, జుట్టుకొండ బసవయ్య, దేవర వెంకట్‌రెడ్డి, ముత్యాలు, ఎస్‌కే సైదా, దాసరి శ్రీను, ఏనుగుల ఆంజనేయులు, సుంకు శ్రీను, ప్రసాద్ పాల్గొన్నారు.

గోల్కొండ కోట స్వాతంత్ర్య వేడుకలకు సతీశ్ డప్పు కళా బృందం

సతీశ్ డప్పు కళా బృందం

నేరేడుచర్ల,(గరిడేపల్లి) ఆగస్టు 13 : ఆగస్టు 15 సందర్భంగా హైదరాబాద్‌లోని గోల్కొండ కోటలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు గరిడేపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ డప్పు కళా బృందం పాల్గొంటున్నది. తెలంగాణ భాషా, సాంస్కృతిక శాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ సహకారంతో అందె మ్యూజిక్ అకాడమీ డైరెక్టర్ అందె భాస్కర్ సౌజన్యతో స్వాతంత్ర్య వేడుకల్లో తమ బృందానికి డప్పు ప్రదర్శన చేసే అవకాశం వచ్చినట్లు సతీశ్ డప్పు కళాబృంద సభ్యులు తెలిపారు.

మహిళపై కత్తితో దాడి

చిలుకూరు, ఆగస్టు 13 : మహిళపై ఒకరు కత్తితో దాడి చేసిన ఘటన మంగళవారం మండల పరిధిలోని ఆర్లగూడెం గ్రామంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కొండాపురం గ్రామానికి చెందిన దొంగరి సంధ్య తన తల్లిగారి ఇంటికి ఆర్లగూడెం వచ్చింది. పొలానికి వెళ్తున్న ఆమెను కుటుంబ తగాదాల నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన ఆరె సైదాబాబు వెనుక నుంచి వచ్చి కత్తితో దాడి చేసి చేశాడు. వెంటనే అక్కడ ఉన్న పలువురు చూసి ఆమెను చిక్సిత నిమిత్తం వైద్యశాలకు తరలించారు. సంధ్య తండ్రి ఆరె బసవయ్య ఫిర్యాదు మేరకు సైదాబాబుపై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లుగా ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్ తెలిపారు.

సూర్యాపేటలో కుక్కల పట్టివేత

బొడ్రాయిబజార్, ఆగస్టు 13 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో మంగళవారం వీధి కుక్కల సంతాన నిర్మూలనకు కుక్కలను పట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కుక్కలు పట్టే సిబ్బందికి మున్సిపల్ చైర్‌పర్సన్ తగిన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వార్డు జవాన్ ఖమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లారీ సీజ్.. కేసు నమోదు

కోదాడ రూరల్, ఆగస్టు 13: ఆంధ్ర నుంచి కోదాడకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న లారీని రూరల్ పోలీసులు మంగళవారం తెల్లవారుజామున సీజ్ చేశారు. ఎస్ఐ ఎం.అనిల్‌రెడ్డి వివరాల ప్రకారం ఆంధ్ర రాష్ట్రం నందిగామ ర్యాప్ నుంచి లారీ అనుమతులు లేకుండా కోదాడకు ఇసుకను తరలిస్తుండగా మండల పరిధి చిమిర్యాల క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ రామిశెట్టి సత్యంబాబు, యాజమాని తోట నాగరాజుపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశాలకు దరఖాస్తులు

అర్వపల్లి, ఆగస్టు 13 : 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఓపెన్ స్కూల్ పదో తరగతి, ఇంటర్మీయట్ అడ్మిషన్లకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని అర్వపల్లి జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారు చదివిన పాఠశాల నుంచి టీసీ, ఆధార్‌కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌ఫొటోలు సెప్టెంబర్ 10లోపు ఇవ్వాలని, ఇందుకోసం అసిస్టెంట్ కోఆర్డినేటర్ దర్శనం రమేశ్‌కు మార్ 9550475444 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ఇమాంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థినులకు ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న వాసవి క్లబ్ సభ్యులు

పాఠశాలలో లెఫ్ట్ హ్యాండ్ డే వేడుకలు

సూర్యాపేట రూరల్, ఆగస్టు 13 : మండల పరిధిలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో మంగళవారం ఇంటర్నేషనల్ లెఫ్ట్ హ్యాండ్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ సుధాకర్ విజన్ ఆధ్వర్యంలో ఎడమ చేతి వాటం విద్యార్థులకు రోజువారి పనులు మరింత సౌకర్యవంతంగా ఉండేలా ప్రత్యేకంగా రూపొందించిన ప్యాడ్లు, పెన్నులు, షార్పనర్లు, ఎరేజర్లు తదితర సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రవీణ్, రీజినల్ చైర్మన్ మీలా వాసుదేవ్, పాఠశాల ప్రిన్సిపాల్ శంకర్‌నాయక్, జోనల్ చైర్మన్ నాగరాజు, సభ్యులు రత్నకుమారి, సుధా, నవీన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దిర్శించర్ల ఊర చెరువుకు హద్దుల గుర్తింపు

నేరేడుచర్ల, ఆగస్టు 13 : మండలంలోని దిర్శించర్ల ఊరచెరువు ఆక్రమణకు గురవుతుండగా ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు మంగళవారం రెవెన్యూ, నీటిపారుదల సిబ్బంది చెరువు హద్దులు గుర్తించి రాళ్లు పాతారు. మొత్తం చెరువు విస్తీర్ణం 111.26 ఎకరాలు కాగా చెరువు చుట్టూ ఉన్న రైతులు ఆక్రమించి సాగు చేస్తుండడంతో పలువురు స్థానికులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పలుమార్లు పలు చెరువు ఆక్రమణపై వార్తలు కూడా ప్రచురితం కాగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ రికార్డుల ప్రకారం మండల సర్వేయర్ గాయత్రి, నీటిపారుదల శాఖ ఏఈ సతీశ్ సర్వే చేసి హద్దురాళ్లను పాతారు. వారి వెంట చెరువు సంఘం చైర్మన్ నాగరాజు, సిబ్బంది శ్రీను తదితరులు ఉన్నారు.

ధరణి సమస్యలు పరిష్కరించాలి

- కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్

ధరణి దరఖాస్తు దారుల ఇంటి వద్దకు వెళ్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కోదాడ రూరల్, ఆగస్టు 13 :పెండింగ్‌లో ఉన్న ధరణి దరఖాస్తుదారుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్‌పవార్ అన్నారు. పట్టణ పరిధి బాలాజీనగర్, లక్ష్మిపురం, శ్రీరంగాపురంలో మంగళవారం పెండింగ్‌లో ఉన్న పలువురు దరఖాస్తు దారుల వద్దకు ఆకస్మికంగా వెళ్లి వారితో నేరుగా మాట్లాడారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తు పెండింగ్‌లో ఎందుకు ఉన్నది, అధికారులు ఏమైనా ఇబ్బందులు పెడుతున్నారా? అడిగారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీఓ సూర్యనారాయణ, తాసీల్దార్ సాయగౌడ్, ఆర్ఐ రాజేశ్ ఉన్నారు.

పంద్రాగస్టు వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేయాలి : ఎస్పీ

పరేడ్ రిహార్సల్స్‌లో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

సూర్యాపేట టౌన్, ఆగస్టు 13 : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పరేడ్ ప్రాక్టీస్‌ను ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ మంగళవారం పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. వేడుకలకు వచ్చే పౌరులకు అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. వేడుకల పరేడ్ కమాండర్‌గా అదనపు ఎస్పీ జనార్దన్‌రెడ్డి వ్యవహరించనున్నారు. ఆయన వెంట అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, జనార్దన్‌రెడ్డి, ఏఆర్ అడ్మిన్ ఆర్ఐ నారాయణరాజు, పరేడ్ సిబ్బంది ఉన్నారు.

ప్రతి విద్యార్థి మానసిక స్థైర్యం కలిగి ఉండాలి

మాట్లాడుతున్న షీటీమ్ ఎస్ఐ నీలిమ

సూర్యాపేట అర్బన్, ఆగస్టు 13 : ప్రతి విద్యార్థి సమస్యలను ఎదుర్కొనేందుకు మానసిక ధైర్యం కలిగి ఉండాలని సూర్యాపేట షీటీమ్ ఎస్ఐ నీలిమ అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ జూనియర్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన షీటీమ్ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. విద్యార్థినులు సమస్యలు ఉంటే ఉపాధ్యాయులు, అధికారుల దృష్టికి తీసుకు రావాలన్నారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని, అలాంటి వాటి పరిష్కారం కోసం 1930కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సాలయ్య, హెడ్ కానిస్టేబుల్ యల్